**SET-4**

**Series JMS/C**

**Code No. 11**

Roll No. | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **11** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **17** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుసంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చూడాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

- Please check that this question paper contains **11** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **17** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు

# TELUGU

*సమయం : 3 గంటలు* | *మొత్తం మార్కులు : 80*

*Time allowed : 3 hours* | *Maximum Marks : 80*

## విభాగం – ఎ / SECTION A

**1.** క్రింది గద్యాంశం చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి : *2×5=10*

సమాధానాలను ఎన్నుకొనిరాయండి

11 సంవత్సరాల కుమార్తె తన తండ్రితో కలిసి దేవాలయానికి వెళ్ళింది. దైవానికి నమస్కరించి వచ్చి, ఒక పక్కన కూర్చొని ఉన్నప్పుడు తన తండ్రితోయిలా అన్నది 'నేనుయికపై ఆలయానికి రాను' వెంటనే తండ్రియిలా అడిగాడు ఎందుకో నేను తెలుసుకోవచ్చా ? ఆ అమ్మాయి యిలా అన్నది. భగవంతునకు సేవచేయడం మరియు భజనల్లో సమయం గడపడం కోసం మనం యిక్కడకు వస్తున్నాం. కాని ఇక్కడ నాకు అందరూ కపట భక్తులు గానే గోచరిస్తున్నారు. దేవాలయానికి వచ్చిన తర్వాత కూడావారు తమ హస్తవాణుల (మొబైల్ ఫోన్స్) తోనే కాలక్షేపం చేస్తున్నారు. వారి మనస్సు, దృష్టి మొత్తం హస్తవాణుల మీదే నిమగ్నమై ఉంటున్నాయి. వీరుకేవలం కపటులు మాత్రమే. వీరందరినే చూసిచూసి నేనుకూడా అలానే అవుతానేమో అనే భయం కలుగుతున్నది. అందుకే నేను ఇకపై ఆలయానికి రాదల్చు కోవడం లేదు అని చెప్పిందికుమార్తె.

తండ్రి ఏకాగ్రతతో విన్నాడు ఆపై ఇలా అన్నాడు. సరే నీచివరి నిర్ణయం తీసుకునే ముందుగా నాకోసం ఒక చిన్న పని చేయగలవా ? అని అన్నాడు 'సరే, చెప్పండి' అని అన్నది తండ్రి యిలా చెప్పాడు. దయ చేసి ఒక గాజుగ్లాసునిండా నీళ్ళు తీసుకొని ఆలయంచుట్టూ రెండు సార్లు చుట్టి రావాలి. ముఖ్యంగా వీళ్ళందరి మధ్యలో నుండి నడచి వచ్చినా కూడ నీళ్ళు ఏ మాత్రం కింద పడకుండా రావాలి అన్నాడు. కుమార్తె అందుకు అంగీకరించింది.

అప్పుడు ఆమె తండ్రి చెప్పినట్లు గుడిచుట్టూ తిరిగివచ్చి చూ శారా ! ఒక్క చుక్క నీరుకూడా కింద పడలేదు మీరు చెప్పిన పనిని నేను విజయవంతంగా చేయగలిగాను. అప్పుడు తండ్రి కూతురును అభినందించి, ఆమెను మూడు ప్రశ్నలు అడిగాడు.

1. నీవుగ్లాసుతో వెళ్ళినప్పుడు అక్కడి వారిలో ఎవరినైనా ఫోనులో మాట్లాడు తుండగా చూశావా ?

2. ఎవరైనా చెడుమాటలు చెప్పుకుంటూ కాలక్షేపంచేయడం ఈ సారినీవుచూశావా ?

3. ఎవరైనా కపట నాటకాలాడుతూ కాలాన్ని వృథా చేయడం గమనించావా ?

ఆమె యిలా చెప్పింది నేను ఏమీచూడలేదు. నేను నా దృష్టిని గ్లాసు, మరియు అందులోని నీటిపైనే నిలిపాను. నీళ్ళు ఒక్కచుక్కకూడాపోలేదు. మిగతావారిని నేను గమనించలేదు.

అతను కూతురితో యీ విధంగా అన్నాడు నీవు దేవాలయానికి వెళ్ళినప్పుడు కేవలం భగవంతునిపైనే దృష్టిని నిల్పి ఆయనతో మమేకం అవడానికి ప్రయత్నించాలి. అలా గనుకనీవు చేయగలిగితే వీరెవరూ నీదృష్టికిరారు. పైగా నీవంటి వారిని చూసి వారు కూడా క్రమంగా మారవచ్చు. అచంచలమైన భక్తి, నిరంతర ఏ కాగ్రత మాత్రమే మనల్ని భగవంతునకు చేరువచేస్తాయి.

జీవితాన్ని ఉన్నత పథంలో నడిపిస్తాయి. దేవాలయంలో గడపవలసిన విధానాన్ని తెలిపినందుకు తండ్రికి ఆమె ధన్యవాదాలు తెలిపింది.

**ప్రశ్నలు :**

(i) తండ్రితో మాట్లాడేముందు కుమార్తె ఏమి చేసింది.

(అ) ప్రదక్షిణం చేసింది

(ఆ) దైవానికి నమస్కరించి వచ్చింది

(ఇ) హస్తవాణిలో మాట్లాడే వాళ్లను గమనించింది

(ఈ) కపటనాటకా లాడే వాళ్ళనే చూసింది

(ii) కుమార్తె ఎందుకు తిరిగి ఆలయానికి రాకూడదని భావించింది ?

(అ) ఎవరిలోనూ ఏ కాగ్రతను గమనించ లేదుకాబట్టి

(ఆ) భక్తి భావం ఎవరిలోనూ కన్పించనందున

(ఇ) భక్తులు పెక్కురు ఆలయంలో కనిపించినందున

(ఈ) పూజారి సక్రమంగా పూజచేయించనందున

(iii) గ్లాసులోని నీళ్ళు ఒక్క చుక్క కూడా కింద పడక పోవడానికి గల కారణం

(అ) తండ్రి చెప్పిన మాటలు హర్తిగా అనుసరించడం మూలాన

(ఆ) ఆమె ఏకాగ్రత మూలాన

(ఇ) అక్కడివారి నందరినీ గమనిస్తూ ఉండటం మూలాన

(ఈ) నీళ్ళగ్లాసుతో తిరగడమే భక్తి తత్త్వమని గ్రహించడం మూలాన

(iv) తండ్రి నీళ్ళు ఒక్క చుక్క కూడా కింది పడకూడదని చెప్పడంలో గల ఆంతర్యం

(అ) ఆ అమ్మాయి శరీర శక్తిని తెలుసుకొనడం కోసం

(ఆ) ఆ అమ్మాయి భక్తిని విలువ కట్టడం కోసం

(ఇ) భజనల్లో సమయం గడపడం కోసం

(ఈ) ఏకాగ్రతలో గల మర్మన్ని తెలియ జేయండ కోసం

(v) చివరిగా తండ్రి కూతురుకు ఏంచెప్పాడు ?

(అ) ఏకాగ్రతతో అందర్నీ గమనించాలి

(ఆ) సమన్వయ దృష్టిని కలిగి ఉండాలి

(ఇ) కేవలం భగవంతునిపైనే దృష్టిసారించి మమేకం కావాలి

(ఈ) రాగానే నీళ్ళ గ్లాసుతో గుడిచుట్టూ తిరగాలి

## విభాగం – బి / SECTION B

**2.** క్రింద సూచించిన విధంగా విషయాన్ని వివరిస్తూ లేఖను రాయండి : *5×1=5*

మీ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్ట నష్టాలను వివరిస్తూ సంబంధిత మంత్రి వర్యునకు లేఖ రాయండి.

**3.** ఈ కింది వానిలో ఏదైనా **ఒక** అంశాన్ని గురించి సుమారు (200) రెండు వందల పదాల్లో వ్యాసం రాయండి : *8×1=8*

(i) భారత దేశంలో ఆహార సమస్య

(ii) ప్రపంచీకరణ నేపథ్యంలో భారతదేశస్థితి గతులు

(iii) మాతృ భాషా పరిరక్షణ

(iv) నిరుద్యోగ సమస్య

## విభాగం – సి / SECTION C

**4.** ఈ కింది పద్యపాదానికి గణవిభజన చేసి క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించండి : *1×4=4*

చూతన వీనకుంజముల శోభవికాస మొసంగు చుండగన్

(i) ఈ పద్యపాదం ఏఛందస్సుకు సంబంధించింది

(అ) శార్దూలం

(ఆ) మత్తేభం

(ఇ) ఉత్పలమాల

(ఈ) చంపకమాల

(ii) ఈ పద్యపాదంలో ఎన్ని 'భ' గణాలు ఉన్నాయి

(అ) 1

(ఆ) 2

(ఇ) 3

(ఈ) 4

(iii) ఈ పద్యానికి గల యతిస్థానం

(అ) 13

(ఆ) 12

(ఇ) 11

(ఈ) 10

(iv) ఈ పద్యపాదంలో గల మొదటి అక్షరమైన 'చూ' కారాన్ని రెండు హ్రస్వ వర్ణాలుగా మారిస్తే ఏ పద్యపాదమవుతుంది

(అ) చంపకమాల

(ఆ) ఉత్పలమాల

(ఇ) మత్తేభం

(ఈ) శార్దూలం

**5.** క్రింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరియైనది ఎన్నుకొని రాయండి : *1×2=2*

(i) ఒక విషయాన్ని ఉన్నదాని కంటె అధికంగా చేసి చెప్పడం

(అ) ఉపమాలంకారం

(ఆ) అతిశయోక్తి అలంకారం

(ఇ) అర్థాంతరన్యాసాలంకారం

(ఈ) సమాసోక్తి అలంకారం

(ii) అర్థాంతర న్యాసాలంకారికి ఉదాహరణం

(అ) హనుమంతుడు సముద్రాన్ని లంఘించాడు మహాత్ములకు సాధ్యంకానిది లేదుకదా

(ఆ) రామ లక్ష్మణ భరత శత్రఘ్నులు

(ఇ) లక్ష్మీదేవి ముఖం చంద్ర బింబం వలె ప్రకాశించు చున్నది

(ఈ) రామ లక్ష్మణులు సీతా ఊర్మిళలను వివాహమాడిరి

**6.** కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సరైన సమాధానాలను గుర్తించి రాయండి : *1×4=4*

(i) ప్రాయిల్లు అనే పదాన్ని విడదీయగా

(అ) ప్రా + ఇల్లు

(ఆ) ప్రాత + ఇల్లు

(ఇ) పాత + ఇల్లు

(ఈ) ప్ర + ఇల్లు

(ii) వృద్ధి సంధికి ఉదాహరణ

(అ) వస్త్వైక్యం

(ఆ) ప్రత్యక్షం

(ఇ) లోకైక్యం

(ఈ) రాజేశ్వరి

(iii) గుణాలు అనగా నేవి

(అ) ఆ ఈ ఏ

(ఆ) ఆ అ ఇ

(ఇ) ఏ ఓ ఆర్

(ఈ) ఏ ఒ ఆర్

(iv) సవర్ణ దీర్ఘ సంధికి సూత్రం

(అ) ఆ, ఇ, ఉ, ఋలకు సవర్ణాలైన అచ్చులు పరమైనప్పుడు దీర్ఘమాదేశమవుతుంది

(ఆ) ద్విరుక్తమైన హల్లు పరమైనప్పుడు ఆచ్చికమైన దీర్ఘానికి హ్రస్వంవస్తుంది

(ఇ) అ, ఇ, ఉ, ఋలకు సవర్ణాలు కాని అచ్చులు పరమైనప్పుడు క్రమంగా యవరలు ఆదేశమగును

(ఈ) విసర్గకు క, ఖ, ప, ఫలు పరమైనప్పుడు విసర్గకు మార్పురాదు

**7.** కింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరైన దానిని ఎన్ను కొనిరాయండి : *1×2=2*

(i) అన్య పదార్థ ప్రధానమైన సమాసం

(అ) ద్వంద్వ సమాసం

(ఆ) బహువ్రీహి సమాసం

(ఇ) కర్మధారయ సమాసం

(ఈ) తత్పురుష సమాసం

(ii) 'రామబాణం' అనే పదబంధం ఏ సమాసానికి ఉదాహరణ

(అ) తృతీయా తత్పురుష సమాసం

(ఆ) పంచమీ తత్పురుష సమాసం

(ఇ) షష్ఠీ తత్పురుష సమాసం

(ఈ) సప్తమీ తత్పురుష సమాసం

**8.** కింది జాతీయాల్లో **రెండింటికి** అర్థంరాసి సొంతవాక్యాలో ప్రయోగించండి : *2×2=4*

(i) అరచేతిలో స్వర్గం

(ii) గుదిబండ

(iii) గందరగోళం

(iv) చెవిలోజోరీగ

**9.** కింది వాటిల్లో **రెండు** సామెతలకు అర్థాలు రాయండి : *1×2=2*

(i) మొక్కై వంగనిది మానై వంగునా

(ii) తిండికి తిమ్మరాజు, పనికిపోతరాజు

(iii) ముందు నుయ్యి, వెనుకగోయ్యి

(iv) సింగడు అద్దంకి పోనూ పోయాడు, రానూ వచ్చాడు

**10.** క్రింది పదాలకు దిగువ ఇచ్చిన వాటిలో సరైన పర్యాయపదాలను ఎన్నుకొని రాయండి : *1×2=2*

(i) ఖేచరము

(అ) విహంగము, పక్షి

(ఆ) ఖరము, జింక

(ఇ) కుంజరము, ఒంటె

(ఈ) వ్యాఘ్రము, సింహము

(ii) ఏనుగు

(అ) కుంజరము, ఒంటె

(ఆ) కుంజరము, కరి

(ఇ) కుంజరము, మయూరము

(ఈ) కుంజరము, ఖరము

## విభాగం – డి / SECTION D

**11.** కింది వానిలో ఏదైన **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *4×1=4*

(i) 'పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టినిళ్ళు' దీన్ని సమర్థిస్తూ రాయండి.

(ii) చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలను తెలపండి.

**12.** కింది ప్రశ్నల్లో **ఒక** ప్రశ్నకు క్లుప్తంగా సమాధానం రాయండి : *2×1=2*

(i) అమరావతి శిల్పాలలోని గొప్పతనం ఏమిటి ?

(ii) మహా వేగంతో వెడలుతున్న హనుమంతుని చూసి దేవతలు ఏమను కుంటున్నారు ?

**13.** కింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి : *3×2=6*

(i) పాయలన్నీ కలిసిమహానదిగా రూపొందినట్టుగా ఐదు అంచెల్లో రాజధాని మూల కేంద్ర నిర్మాణం పూర్తి చేస్తారు.

(ii) అర్థనాశము, మనస్తాపము, గృహమందలి దుశ్చరితము, వంచనము పరాభవములను ప్రకాశింపజేయతగదని పెద్దలు చెప్పుదురు.

(iii) సహజంగా వేపచెట్టు అని చెవిని పడటంతో చేదు అన్న భావన మనసులో మొదలవుతుంది.

(iv) ఈత నేర్చుకోవాలిఅంటే మునిగి తేలడమూ, నీళ్ళుమింగడమూ తప్పని సరికదా.

**14.** కింది పద్యాలలో **ఒక** దానికి ప్రతిపదార్థం రాయండి : *7×1=7*

(i) మా సర్దారుడు తొందరనబడి యసన్మార్గంబునన్ బోయెనీ
దోసంబున్ గని నొచ్చుకోడు, వినుజీర్తున్ నీగృహం బిప్పుడే
నాసైన్యంబును దోడుగాఁబనిచెదన్, నాతల్లిగాఁదోరుగా
దోసిళ్ళన్ నడిపింతు, నీ కనులందున్ దార్శి సారింపుమీ !

(ii) వడిగొని టేకులుప్పతిల వాలినకేసరమున్ దలిర్పఁబు
ప్పొడి దలమెక్కి తేనియలుపొంగి తరంగలుcగాcజెలంగిపైc
భడునెలదేటిcదాటులకుcబండువువౌన రసారభంబులు
గ్గదవుగ నుల్లసిల్లె ఘనకైదవషండము నిండువెన్నెలన్

**15.** కింది వానిలో **ఒక** ప్రశ్నకు జవాబు రాయండి : *4×1=4*

(i) మాతృభావనపాఠం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

(ii) మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడుగా ఉంటాయన్న విషయాన్ని కవి ఏ విధంగా సమర్థించాడు.

**16.** కింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యాలు రాయండి : *3×2=6*

(i) కరవటంబన జగదండ ఖండవలమరె

(ii) దోసిళ్ళన్ నడిపింతు, నీకనుల యందున్ దాల్మి సారింపుమీ

(iii) ధరణిన్ మూర్ఖులc దెల్పునెవ్వడు సుధా ధీరానుకా రోక్తులన్

(iv) నేపాపాత్ముని ముఖంబునీ క్షించితినో

**17.** కింది వానిలో **రెండు** ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి : *2×4=8*

(i) సీతారామ కల్యాణాన్ని విశ్లేషించండి.

(ii) రామాయణంలోని సామాజిక వ్యవస్థను వ్యక్తంచేయండి.

(iii) శ్రీరామ, సుగ్రీవుల మైత్రి ఏ విధంగా ఏర్పడ్డది.

(iv) రామ, రావణ స్వభావ భేదాలను విశదీకరించండి.